క్లుప్తంగా

ప్రభుత్వ విప్‌ను కలిసిన నాయకులు



ఆది శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

కథలాపూర్: ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కథలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు శనివారం కలిసి సన్మానించారు. మండలంలోని సమస్యలు వివరించి పరిష్కరించాలని కోరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెలిచాల సత్యనారాయణ, దూలూరి శ్రీధర్, లింగారావు, నారాయణ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రానికి బ్యాలెట్ బాక్సులు తరలింపు



బ్యాలెట్ బాక్సులు తరలిస్తున్న సిబ్బంది

కథలాపూర్: మండల పరిషత్ కార్యాలయం నుంచి ఎన్నికల బ్యాలెట్ బాక్సులను శనివారం అధికారులు జిల్లా కేంద్రానికి తరలించారు. గత స్థానిక సంస్థల ఎన్నికలకు వినియోగించిన బ్యాలెట్ బాక్సులను ఇన్నాళ్లు మండల పరిషత్ కార్యాలయంలో ఉంచారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్న క్రమంలో బ్యాలెట్ బాక్సులను జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి తరలించారు. అక్కడ బాక్సులను పరిశీలించి మరమ్మతులు చేయిస్తారని అధికారులు పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనుండటంతో ఏ మండలంలో ఎన్నికలుంటే అక్కడకు జిల్లా కేంద్రం నుంచి బ్యాలెట్ బాక్సులను తీసుకెళ్లేలా అందుబాటులో ఉంచనున్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్



మాక్ పోలింగ్‌లో ఓటు వేస్తున్న విద్యార్థి

కథలాపూర్: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఎన్నికల గురించి అవగాహన కల్పించాలని మాక్ పోలింగ్ నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఎన్నికల బరిలో ఉండే విద్యార్థుల నుంచి నామినేషన్లు స్వీకరణ, ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికలు నిర్వహించి విద్యార్థులందరూ ఓటు హక్కు వినియోగించే అవకాశం కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని నిర్మిద్దాం



జనపనార బ్యాగులతో విద్యార్థులు

జగిత్యాలరూరల్: ప్లాస్టిక్ రహిత పర్యావరణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హెచ్‌ఎం ఈశ్వరయ్య అన్నారు. మోతె జిల్లా పరిషత్ పాఠశాలలో తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ కేంద్ర పర్యావరణ, అటవీశాఖ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి, జీవకోటి మనుగడకు ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ భూతాన్ని తుదిముట్టించాలని, ప్లాస్టిక్ రహిత పర్యావరణంగా మారేందుకు వారి తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు జనుప సంచులనే వినియోగించాలని, ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. కార్యక్రమంలో ఎన్జీసీ ఇన్‌చార్జి శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సన్మానం

పెగడపల్లి: మండలంలోని సుద్దపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేసి బదిలీపై వెళ్లిన ప్రశాంత్‌కుమార్‌కు శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైందని ఉద్యోగుల బదిలీలు సహజమేనన్నారు. కార్యక్రమంలో సర్పంచి హారిక, ఎస్‌ఎంసీ చైర్మన్ చంద్రమౌళి, ఉప సర్పంచి గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో స్వామివారి శోభాయాత్ర



కథలాపూర్ దుంపేటలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



మల్యాలలో భక్తుల పూజలు



జగిత్యాల కోదండరామాలయంలో భక్తులు

భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి ..

జగిత్యాల/కోరుట్లటౌన్/కోరుట్ల రూరల్/ మెట్‌పల్లి/ మల్యాల/మల్లాపూర్/కథలాపూర్/పెగడపల్లి /సారంగాపూర్/ధర్మపురి/ రాయికల్/ ఇబ్రహీంపట్నం: ముక్కోటి ఏకాదశి వేడుకలు శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఆలయాల్లో ముక్కోటి, వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకోని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో స్వామివారు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. పలుచోట్ల వేంకటేశ్వర స్వామి కల్యాణం జరిపించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



రాయికల్‌లో భక్తుల పూజలు



అంబారిపేటలో స్వామివారి దర్శనానికి బారులు



మల్లాపూర్‌లో ఉత్తర ముఖద్వార దర్శనానికి బారులు దీరిన భక్తులు



కోరుట్ల వేంకటేశ్వరస్వామి ఆలయంలో దర్శనం చేసుకుంటున్న భక్తులు

మూటపల్లికి చేరిన శ్రీరాముని అక్షింతలు



రాముని అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

రాయికల్: అయోధ్యలోని రాములవారి అక్షింతలు శనివారం మండలంలోని మూటపల్లి గ్రామానికి చేరాయి. ఈ సందర్భంగా మూటపల్లిలో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా అక్షింతలు తీసుకెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ బెక్కం తిరుపతి, నాయకులు నాగరాజు, రాజేశం, సత్యనారాయణ, అజయ్, ఆరె శ్రీనివాస్, మనోహర్ పాల్గొన్నారు.

గుమ్లాపూర్‌కు అయోధ్య రాముని అక్షింతలు

కోరుట్ల రూరల్: మండలంలోని గుమ్లాపూర్ గ్రామానికి అయోధ్యలోని శ్రీరాముని అక్షింతలు శనివారం చేరాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు అక్షింతలను మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుక వేళ్లి వేంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అడ్లగట్ట ప్రవీణ్, వెంకటేష్, లక్ష్మణ్, అనిల్, గంగ నర్సయ్య, ప్రసాద్ రావు, అర్చకుడు శ్రీవాత్సవ, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లలో యాభై ఏళ్ల అభివృద్ధి

- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్
- సజావుగా మెట్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లిరూరల్: ఐదేళ్లలో యాభై ఏళ్ల అభివృద్ధి నియోజకవర్గంలో జరిగిందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ హాజరై మాట్లాడారు. ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేసానన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో పదిహేడు శాఖల ప్రగతి నివేదికలు, ఇతర విషయాలపై మెట్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. ఈ సందర్భంగా ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు చదివి వినిపించారు. గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సర్పంచ్‌లు,ఎంపీటీసీలు ఏళ్ల తరబడి కొన్ని సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా మిషన్ భగీరథ నీటి సమస్య, విద్యుత్ స్తంభాలు, వైర్లకు సంబంధించిన సమస్యలు, రహదారుల మరమ్మతులు, విద్యాశాఖకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని తమ పదవీకాలం పూర్తికావొస్తుందని అయినప్పటికీ పరిష్కారం కావడంలేదన్నారు. అలాగే చేసిన పనులకు బిల్లులు రావడంలేదని, త్వరగా వచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. రహదారులపై కేజీవీల్స్ నడిపిన వారిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, డీఎస్పీ రవీంద్రరెడ్డికి ఫోన్ చేసి చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారి సమావేశానికి వచ్చిన సంజయ్ అన్ని శాఖలపై క్షుణ్ణంగా సమీక్ష చేస్తూ పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధుల సమస్యలు విని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యేను సర్పంచ్‌లు,ఎంపీటీసీలు సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాధ, తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో భీమేశ్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణం

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రం శివారులోని ధర్మారస్వామి వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఆదివారం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నెల 26న పౌర్ణమి దినాన్ని పురస్కరించుకుని జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సాయి ఆలయంలో సామూహిక పారాయణం

కోరుట్ల: పట్టణ శివారులోని సాయిరామ ఆలయంలో శనివారం దత్త జయంతిని పురస్కరించుకుని 108 మంది భక్తులతో సామూహిక గురు చరిత్ర పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, అష్టోత్తర శతకలశ స్థాపన, నిర్వహించారు. దత్తాత్రేయ శ్వామికి అభిషేకం చేశారు. భక్తులకు గురు చరిత్ర పుస్తకాలను సాయి న్యూలైఫ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో అనూష, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

చిన్నమెట్‌పల్లిలో వ్యక్తిపై కత్తితో దాడి

కోరుట్లరూరల్:మండలంలోని చిన్నమెట్‌పల్లిలో ఇద్దరు వ్యక్తులు ఘర్షణకు దిగారు. ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయమైంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన నాగుల ధర్మయ్య, ఎండీ.ఆసిం మధ్య ఇంటి నిర్మాణ విషయమై గొడవలు జరుగుతున్నాయి. శనివారం రాత్రి కూడా ఘర్షణ జరగడంతో ధర్మయ్యపై ఆసీం కత్తితో దాడి చేశాడు. దాడిలో ధర్మయ్య భుజానికి గాయమైంది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ధర్మయ్యను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరిఫొద్దీన్ తెలిపారు.

పల్లె దవాఖానా, నర్సరీలపై అవగాహన

ధర్మపురి: విద్యార్థులకు గ్రామాల్లోని పల్లె దవాఖానాలు, నర్సరీలపై అవగాహన కల్పించాలని ప్రభుత్వ వైద్యాధికారి దివ్య అన్నారు. మండలంలోని దొంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించారు. దీనిలో భాగంగా విదార్థులను గ్రామంలోని పల్లె దవాఖానా, నర్సరీలపై అవగాహన కల్పించడం కోసం క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సతీశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టణంలో క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్

కోరుట్ల: పట్టణంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా శనివారం క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పబ్లిక్ టాయిలెట్స్ వద్ద అవగాహన కల్పించారు. బహిరంగ మల, మూత్ర విసర్జన లేని పట్టణంగా తీర్చిదిద్దేందు కు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, మేనేజర్ శ్రీనివాస్,అధికారులు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

జగిత్యాల: రైతులే రాజు అని, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముఖ గ్రామీణ శ్రేయస్సుకు రైతులే ఎంతో ముఖ్యమని జ్యోతి హైస్కూల్ డైరెక్టర్ హరిచరణ్‌రావు అన్నారు. శనివారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా తాటిపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశానికి రైతులు చేస్తున్న సేవ, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను గమనించి వారి శ్రేయస్సుకు తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రజితరావు, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

రాయికల్‌లో..

రాయికల్: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలో 4వ వార్డులో, ఆలూరులో రైతు దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులను సన్మానించి కేక్ కట్ చేశారు. అలాగే ఆలూరులో రైతులను సన్మానించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు సుతారి తిరుపతి, నీలి తిరుపతి, ఆలూరులో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు మెక్కొండ రాంరెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, తిరుపతి, రాజన్న పాల్గొన్నారు.

రైతులకు సన్మానం

మెట్‌పల్లి: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రైతు దినోత్సవం సందర్భంగా రైతులను సన్మానించారు. కార్యక్రమంలో సింగని లక్ష్మణ్, నరేష్, లక్ష్మణ్, రాజు, ప్రణయ్, శ్రీవర్ధన్, నర్సయ్య తదితరులున్నారు.

విద్యార్థులకు నో బ్యాగ్ డే

కథలాపూర్: మండలంలోని బొమ్మెన, తక్కళ్లపెల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించారు. విద్యార్థులు కలర్ పేపర్స్‌తో వివిధ రకాల ఆకృతులను తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థుల్లో మానసికోల్లాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అంబటి రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక



ముత్తయ్యరెడ్డికి మెమొంటో అందిస్తున్న ఎమ్మెల్యే

మెట్‌పల్లి: కామారెడ్డిలో శనివారం జరిగిన రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు జిల్లా నుంచి పలువురు విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన సబ్బ మానసను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి తెలిపారు. మానసతో పాటు ఆయనను ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అభినందించారు.

ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

కథలాపూర్: కథలాపూర్ మండలం అంబారిపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎంజాల కీర్తన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్‌లో ప్రతిభ చాటినట్లు పీఈటీ రాజు శనివారం తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో కీర్తన ప్రతిభ చాటి జట్టుకు ప్రథమ బహుమతి రావడంలో కీలకపాత్ర పోషించారన్నారు. విద్యార్థిని కీర్తనను ప్రధానోపాధ్యాయులు కిషన్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు పాలిటెక్నిక్ విద్యార్థులు

కోరుట్ల: రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు కోరుట్ల పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రాంప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. టీటీ 200 మీటర్లు, 400 మీటర్లు, జావెలిన్ త్రో, చెస్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థి ఎంపిక

కోరుట్ల: పట్టణానికి చెందిన లిటిల్ జీనియస్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి కొరవేని విష్ణేశ్ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు అర్హత సాధించాడు. పెద్దపల్లిలో జరిగిన అండర్ -14 ఎస్‌జీఎఫ్ గేమ్స్‌లో ప్రతిభ కనబరిచి ఆసిఫాబాద్‌లో నిర్వహించే ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సర్టిఫికెట్ పొందాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్, ప్రిన్సిపాళ్లు అభినందించారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

జగిత్యాల: రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఓల్డ్ హైస్కూల్ విద్యార్థి మంజునాథ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం చంద్రకళ మాట్లాడుతూ బాస్కెట్ బాల్ పోటీలకు అండర్ -17 విభాగంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మంజునాథ్ ఎంపికవడం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆనందరావు, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి చేయాలి



ఎమ్మెల్యేకు స్వీట్ తినిపిస్తున్న నాయకులు

జగిత్యాల: నూతనంగా ఎన్నికైన కుర్మ సంఘం నాయకులు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యేను నూతన కార్యవర్గ సభ్యులు కలిశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గంగమల్లు, కుర్మ సంఘం అధ్యక్షుడు పుల్ల మల్లయ్య, మల్లికార్జున్, పుల్ల రాజు, పుల్ల గట్టురాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అభినందనలు

రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సంజయ్‌కుమార్‌ను అల్ఫోర్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ నరేందర్‌రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. అల్ఫోర్స్ ఎడ్యుకేషనల్ సంస్థలు విద్యార్థులకు ఎంతో భవిష్యత్ ఇస్తున్నాయని అదే స్ఫూర్తితో కొనసాగాలన్నారు.

సంక్షిప్త వార్తలు

గ్రామాల్లో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

మల్లాపూర్: గ్రామాల్లో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోమ్ముల చిన్నారెడ్డి అన్నారు. మండలంలోని వాల్గొండ, తండా గ్రామశాఖల అధ్యక్షులుగా దండవేని నర్సయ్య, భూక్య రాజేందర్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసి నియమాక పత్రాన్ని ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన పోరాడాలన్నారు. రాబోయే పంచాయతీ, స్థానిక సంస్థలు, ఎంపీ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జి రమేశ్ పటేల్, నాయకులు మామిడి రాజశేఖర్‌రెడ్డి, ఇప్పపెల్లి గణేశ్, పాతర్ల రఘు, భూమయ్య పాల్గొన్నారు.

ఘనంగా గీతాయజ్ఞ పారాయణం

ధర్మపురి: వైకుంఠ ఏకాదశి, గీతా జయంతి సందర్భంగా గీతా యజ్ఞ పారాయణం ఘనంగా నిర్వహించారు. మండలంలోని తీగల ధర్మారంలోని శ్రీకృష్ణ గీతాశ్రమంలో శనివారం పంచగొండి సంపూర్ణ గీతా పారాయణాన్ని గావించారు. కార్యక్రమంలో సర్పంచ్ అండాలు, మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్, పందిరి తిరుపతి, వేముల రాజరెడ్డి, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బీడీ పింఛన్లు ఇప్పించండి సారూ..

బుగ్గారం: అర్హత ఉన్నా తమకు బీడీ పింఛన్లు అందడం లేదని బుగ్గారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీడీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారి సమస్యలను వివరిస్తూ స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. తమకు పీఎఫ్ కార్డులు ఉన్నప్పటికీ పింఛన్లు రావడం లేదని ఎమ్మెల్యేకు తెలిపారు. ఇకనైనా తమ సమస్యను పరిగణలోకి తీసుకొని పింఛన్ రావడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అడ్లూరి మాట్లాడుతూ త్వరలోనే బీడీ కార్మికుల పింఛన్లను వచ్చే విధంగా ఉన్నతాధికారులతో మాట్లాడి అర్హులకు ప్రయోజనం కలిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు నగునూరి నర్సాగౌడ్, పెద్దనవేణి శంకర్, సిగిరి అంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాలటౌన్: జన విజ్ఞాన వేదిక(జేవీవీ) ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ షెడ్యూల్ పోస్టర్‌ను జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మరిన్ని వివరాలకు 9440562626 నంబరులో సంప్రదించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు తులసి ఆగమయ్య నరేందర్‌రావు, జేవీవీ నాయకులు పాల్గొన్నారు.

వికసిత్ సంకల్పయాత్ర సద్వినియోగం చేసుకోవాలి

ధర్మపురి: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వికసిత్ సంకల్పయాత్రను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి అన్నారు. వికసిత్ సంకల్ప యాత్రలో భాగంగా మండలంలోని రామయ్యపల్లెలో శనివారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి మోదీ ప్రవేశపెట్టిన ఈ యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడే ప్రధాన లక్ష్యమని అన్నారు. . కార్యక్రమంలో నాయకులు గోపతి జనార్ధన్, కుమ్మరి తిరుపతి, ఎడమల శ్రీనివాస్, కిరణ్‌రాజు, ఆశావర్కర్లు తదితరులున్నారు.

మాజీ ప్రధాని పీవీకి నివాళి

కోరుట్ల: మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు వర్ధంతి సందర్భంగా శనివారం కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కొంతం రాజం, నాయకులు నయీం, నర్సయ్య, వెంకట్, రాజేష్, నేమూరి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుడేటి రెడ్డి సంఘం అధ్యక్షుడిగా గడ్డం అంజిరెడ్డి

రాయికల్: మండలంలోని ఇటిక్యాల గుడేటి రెడ్డి సంఘం అధ్యక్షుడిగా గడ్డం అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బద్దం రాంరెడ్డి, కోశాధికారిగా ఏలేటి రవిరెడ్డి, కార్యదర్శిగా ఏలేటి నర్సింహారెడ్డి, సలహాదారులుగా ఎడ్మల విజయ్‌రెడ్డి, సోమ నారాయణరెడ్డిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

మల్లాపూర్: మండలంలోని వేంపల్లిలో శనివారం వృద్ధుడు సకినపెల్లి నర్సయ్య (65) అనారోగ్యంతో, మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వేంపల్లికి చెందిన వృద్ధురాలు కుంచెపు వెంకవ్వ(70) మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ బిట్ల సరోజన, ఎంపీటీసీ గుగ్లావత్ భూమి, పంచాయతీ కార్యదర్శి సురేశ్ వార్డుసభ్యులు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. గ్రామపంచాయతీ నిధుల్లోంచి దహన సంస్కారాలకు రూ.10వేల ఆర్థికసాయం అందించారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

జగిత్యాలరూరల్: జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని శనివారం జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గ్రామంలో పంట పొలాలను సందర్శించి రకరకాల పంటలు, వరి నాట్లు వేసే విధానాన్ని ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని గొర్రెపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం విజ్ఞాన, విహారయాత్రకు తరలివెళ్లారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రసిద్ధ దేవస్థానం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం, నాంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, సిరిసిల్లలోని ఉద్యానవనాలు, సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు, కేబుల్ బ్రిడ్జి వంటి అందమైన ప్రదేశాలను సందర్శించినట్లు హెచ్‌ఎం ఎల్లయ్య తెలిపారు. ఈ విహారయాత్రలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వేడుకలకు సిద్ధమైన సీఎస్ఐ వెస్లీ చర్చ్



జగిత్యాలటౌన్: క్రైస్తవులకు ఆరాధన కేంద్రంగా పేరు గడించింది జిల్లాకేంద్రంలోని సీఎస్ఐ వెస్లీ చర్చి. 1938లో నిర్మించిన ఈ చర్చి 85వ వసంతంలోకి అడుగు పెట్టింది. నిరుపేదలకు భోజనం, ఆశ్రయం, విద్య, వైద్యాన్ని మిషనరీ సేవలు అందిస్తోంది. ఈ చర్చి ఈనెల 25న జరిగే క్రిస్మస్ వేడుకలకు ముస్తాబవుతోంది.

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని మానస హైస్కూల్‌లో టీఎన్జీవో భవన్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు,ఉద్యోగులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. క్రిస్మస్ అలంకరణలతో అలరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రజితరావు, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోగ శశిధర్, నాగేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.